# యుగపురుషుని ప్రహసనాలు



డా॥ సోమసుందర్

# యుగపురుషుని ప్రహసనాలు

(మహాకవి గురజాడ 150 వ జన్మదిన నీరాజనం)

డా॥ ఆవంత్స సోమసుందర్

కళాకేళి నికేతన్
పిఠాపురం

**Yuga Purushuni Prahasanaalu**

by Dr. Avantsa Somasunder

ప్రథమ ముద్రణ : నవంబర్ 2012

ప్రతులు : 500

© డా॥ ఆవంత్స సోమసుందర్

వెల: రూ. 30-00

ప్రతులకు:

డా॥ ఆవంత్స సోమసుందర్
కళాకేళి నికేతన్
పిఠాపురం - 533 450
08869-252208, 9347848905
www.somasundarthepoet.com
www.kinige.com

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
4-1-435, విజ్ఞాన భవన్, బ్యాంక్‌స్ట్రీట్,
హైదరాబాదు - 500 001
E-mail: visalaandhra yahoo.com

విశాలాంధ్ర బుక్ హౌస్
(అబిడ్స్, సుల్తాన్ బజార్) హైదరాబాద్,
విజయవాడ, అనంతపురం, విశాఖపట్నం,
హన్మకొండ, గుంటూరు, తిరుపతి, కాకినాడ.

ముద్రణ:

అభిసారిక ప్రెస్, సామర్లకోట

నా ప్రియ మిత్రులు,

జీవితంలో నాకు అన్నగా నిలచిన మార్గదర్శి –

**కీ॥శే॥ చెలికాని భావనరావు** గారికి

హృదయార్పణంగా అంకితమిస్తూ

– **సోమసుందర్**

# యుగపురుషుని బ్రాహ్మ వివాహం

కందుకూరి వీరేశలింగం నిస్సంశయంగా యుగపురుషుడు. చిత్తశుద్ధితో, కార్యదీక్షతో సంఘసంస్కరణ పతాకను ఎగరవేసిన ప్రథముడు, నిజాయితీ, ఆత్మగౌరవం జాతిలో నెలకొల్పిన ఆద్యుడు. పూనుకొన్న ప్రతి కార్యాన్నీ అప్రతిహత దీక్షతో కొనసాగించి, మహత్తర కార్యంగా సాధించిన మహనీయుడు. క్రియాశీలిగా, ఆదర్శ పురుషునిగా తెలుగుజాతి తరతరాలకూ కీర్తించుకోతగిన మాననీయుడు.

ఆధునిక సాహితీ ప్రక్రియలకెన్నిటికో ఆయన ఆద్యుడు. తెలుగు భాషలో సమకాలీన సమాజ ప్రతిబింబాలనదగిన పాత్రలను సృష్టించి, సాహిత్యాన్ని పితృదేవతల కట్టుబానిసత్వం నుంచి తప్పించిన క్రాంతదర్శి. ప్రతి రచనను సామాజిక విప్లవ విస్ఫులింగంగా మార్చిన ప్రథమ విప్లవ తరంగం వీరేశలింగం. తాను రచించిన అసంఖ్యాక ప్రహసనాలకు సజీవ వ్యవహారిక భాషనే ప్రయుక్తం చేసి సామాజిక వాస్తవికతను సాధించాడాయన. తెలుగుసాహిత్యం అంతకు మునుపెన్నడూ ఎరుగని అనేక నూత్న ప్రక్రియలను అందించడమేగాక, ప్రహసనాల ద్వారా సామాజిక నాటకాలకు తొలిదీపం వెలిగించిన ఆరాధ్యుడు.

కందుకూరివారి ప్రహసనాలన్నిటిలోకి 'బ్రాహ్మవివాహం' అనే పెద్దయ్యగారి పెండ్లి మొట్ట మొదటిది. తెలుగు ప్రహసన సాహిత్యానికే ఆది పీఠమది. క్రీ.శ. 1878లో ప్రచురించబడింది. పరిశోధకులకో, రంధ్రాన్వేషణా పరతంత్ర బుద్ధులకో భవిష్యత్తులో సందేహం కలగవచ్చుననే అనుమానంతోనే కావచ్చు, ఆయనే

ఆ విషయం ఇలా నిష్కర్షచేశాడు.

'....మొదటి ప్రహసనమును నేనే వ్రాసితిని...గ్రంథములను సాధారణముగా సలక్షణమైన సులభశైలిని రచించ వలెననియే నాయభిప్రాయము; ఐనను విషయానుగుణముగా తదుచితరీతిని –'గ్రామ్యభాష' యందు సహితము గ్రంథములను వ్రాయవచ్చునని కూడ నా యభిప్రాయము. ఏ విషయమునను నేనిరులు చూపిన దారినే పోవువాడను గాక, మనసు తిరిగినప్పుడు నాదారినే నేను నడచువాడనగుటచేత–సులభ వచన రచనా విషయమై, ఇతరుల మాటలను పాటిచేయక, నా నూతన మార్గానుసారము సంభాషణ రూపమున బ్రాహ్మవివాహమును వ్రాసి, 'హాస్యసంజీవని' మొదటి పత్రికలో కొంతభాగము ప్రకటించితిని....'

– అంటూ కంఠోక్తిగా ఒక చారిత్రక యథార్థాన్ని స్థాపించాడు. తాము విశ్వసించిన అభిప్రాయం ప్రకారమే బ్రాహ్మవివాహాన్ని రచించాడు. సులక్షణమైన వ్యవహారిక భాషలోనే రచించినా, దానిని కాలానుసారంగా 'గ్రామ్యభాష' అనడంలో మనం తప్పు పట్టనక్కరలేదు. ఆనాటి బహుపండిత జనప్రయుక్తంగా ఆ మాట చెలామణీ అవుతోంది. ఈ సందర్భంలోనే వారు మరొక సత్యాన్ని వెల్లడించారు.

'నీతిచంద్రికలోని విగ్రహమును, సంధిని చేసిన తర్వాత నొక యాలోచనము కలిగెను. భాష వలన ప్రయోజనమేమి? జనులు తమ యభిప్రాయములు నొండొరులకు తెలుపుకొనుట; భాషలోని గ్రంథముల వలన ప్రయోజనమేమి? తమ భావములు దూరమున నున్న వారికిని, రాబోవు తరముల వారికిని సులభముగా తెలుపుట. అట్టి సౌలభ్యము విగ్రహము వంటి పుస్తకముల వలన కలుగునా? – కలగదు!' అంటూ నిస్సంకోచంగా ఆత్మ విమర్శ చేసుకున్నారు.

విగ్రహాదులలోని పదాలు, వాక్యాలు సామాన్యుల కర్థం

కావాలంటే, పండితుల సాయం కోరక తప్పదని కూడా వీరేశలింగం నిజాయితితో గ్రహించారు. ఆ అవగాహనతోనే వారిలా వక్కాణించారు; 'అందరికీ తెలియునట్లు గ్రంథములు సులభముగ నుండవలెను...'

ఈ నిర్ణయంతో సాహసోపేతంగా వ్యావహారిక భాషను ఉపయోగించాడు. సంభాషణారీతిలో బ్రాహ్మవివాహం మొదలుకొని నలభై పైచిలుకు చిన్నాపెద్దా ప్రహసనాలు రచించాడు.

తంజావూరు నాయకరాజుల కాలంలో వెలసిన 'మన్నారుదాస విలాసం' వంటి యక్షగానాలలో వ్యావహారిక భాష ధారాళంగానే ప్రయుక్తమైంది. కాని చిన్నయసూరి వ్యాకరణాభియోగంతో శిష్టజన వ్యావహారికం 'అశిష్టగ్రామ్యం' గా అపప్రథ పొందింది.

ఆ దుష్ట సంప్రదాయంలోనే ముందటి రచనలలో వీరేశలింగం కొట్టుకుపోయాడు. ప్రహసన రచన వచ్చేసరికి మారక తప్పిందికాదు.

సంస్కృత నాటకాలలో పాత్రోచిత సంభాషణకోసం, నీచ పాత్ర లకు ప్రాకృతం, పైశాచీ వంటి భాషలు పరిపాటిగా ఉపయోగింప బడటం ఈనాటిది కాదు. కాని తెలుగులో వైయ్యాకరణుల ధాష్టీకం గట్టి మేకుబందీ చేసివేసింది. కాళిదాసమహాకవి రచించిన అభిజ్ఞాన శాకుంతలాన్ని రసమయ నాటకంగా అనువదించే ధైర్యం లేకనే పిల్లలమర్రి పినవీరభద్రకవి ప్రబంధంగా మలిచాడనిపిస్తుంది. ఆ భయంవల్లనే సరళసుందర నాటకాన్ని జటిలీకరించాడు. ఆ సత్యం గ్రహించినందునే వీరేశలింగం సరళమనోహర నాటకంగా శాకుంతలాన్ని తెలుగు చేశాడు.

తెలుగు సాహిత్యంలో ఈ దుర్దశ ఆనుపూర్వికంగా

సాగుతున్నదే! కాని యక్షగానకర్తలు మాత్రం యథాశక్తి ప్రతిఘటిస్తూ వచ్చారు. స్వతింత్రిస్తూనే వున్నారు. కనుకనే తెలుగు సాహిత్యంలో యక్షగానం ఒక్కటే- రూపక ప్రక్రియలన్నిటికీ ప్రతినిధిగా నిలవక తప్పలేదు. 18వ శతాబ్ది చివరి వరకూ ఈ సంప్రదాయం అవిచ్ఛిన్నంగా సాగింది. వీరేశలింగం 1878లో బ్రాహ్మవివాహం ప్రచురించే వరకూ విస్తృతమైన గ్రంథాదరణ లభించలేదు. జాతిజనుల నాలుకలపై సదా త్రుళ్ళింతలాడే తీయని తెనుగు భాషను వీరేశలింగంతో సహా పండితులంతా గ్రామ్యమని నిందించి వైదొలగించారు. శిష్ట వ్యవహారికమనే పరిభాష అప్పటికింకా స్థిరపడలేదు. ఆ పని మహాపురుషుడు గి.రాం.మూర్తి ద్వారా ఇరవైయవ శతాబ్దపు తొలి దశకం నుంచీ సుస్థిరత పొందింది.

## జాతికి వివేకవర్ధని:

వీరేశలింగం అవతరణమే జాతికి పునరుజ్జీవనం. ఆయన జీవితమే తెలుగుజాతి వివేకవర్ధని. గతానుగతికంగా సాగిపోవడం మాని, ఆగి ఆలోచించడం ప్రారంభించిందాయనవల్లనే! 878 జులై నెలారంభం నుంచి ఆయన 'వివేకవర్ధని' మాసపత్రికను పక్షపత్రికగా మార్చాడు. దానికనుబంధంగా 'హాస్య సంజీవని' అనే పేర హాస్యరస ప్రధానంగా ఒక మాసపత్రికనూ ప్రారంభించాడు.

దేశాభివృద్ధికి భంగకరంగా నిలచిన సమస్త పూర్వాచారాలనూ ఖండిస్తూ పూర్వపక్షం చేశాడు. దేశాభివృద్ధికరాలైన నూతనాచారాలను సిద్ధాంతం చేస్తూ వివేకవర్ధని పురోగమించింది. కొక్కొండ వేంకటరత్నం పంతులుకీపని దుస్సహమైపోయింది. వీరేశలింగం అన్నట్లుగా, 'పూర్వాచారస్థాపన దీక్షాదక్షులు, నిశితాసి పత్రికాధారులున్నూ,' ఆయన! ఇంక చెప్పవలసిందేముంది? వీరేశలింగం చేపట్టిన ప్రతి ఉద్యమాన్నీ ఖండించడానికే ఆయన

పూనుకొన్నాడు. వీరేశలింగం రచనలను గేలి చేయడానికే తన సర్వశక్తులూ ఒడ్డాడు కొక్కొండ. 'హాస్య వర్ధిని' అనే పత్రిక స్థాపించాడు. దానికి ప్రతిఘటనా మాత్రంగానే 'హాస్యసంజీవని' స్థాపనకు వీరేశలింగానికి ప్రేరణ కలిగింది. ఆ విధంగా పరోక్షంగా ప్రహసన ప్రక్రియ తెలుగులో ప్రాదుర్భవించడానికి ఉత్సాహం కలిగించాడు.

బ్రాహ్మవివాహ ప్రహసనాన్ని ధారావాహికగా హాస్య సంజీవనిలో ప్రచురిస్తున్న రోజులలో ప్రజలెంతో ఆసక్తితో దానిని ఆదరించారు. ఆ సందర్భంలో వీరేశలింగం ఇలా వ్రాసుకొన్నాడు: 'ఆట్టి వ్రాతకదియే తెలుగు భాషయందు మొదలగుటచేత నా దినములయందెక్కడ చూచినను మూకలుగట్టి జనులు హాస్యసంజీవనిని, ముఖ్యముగా నందలి బ్రాహ్మ వివాహమును చదివి యానందించుచూ వచ్చిరి. రెండేడ్లకు తరువాత నేనొకసారి బందరు పురమునకు పోయినప్పుడొక బ్రాహ్మణ బాలిక 'బ్రాహ్మ వివాహము'ను మొదటినుండి తుదివరకును నప్పగించి నాకాశ్చర్యము కలిగించెను' అని.

ఒక నాటకాన్ని కంఠతాపట్టి తద్రచయితకు అప్పగించడం అప్పటికేకాదు ఇప్పటికీ ఆశ్చర్యమే! ఆధునిక నాటక ప్రదర్శనలో నేటికీ అనేక పాత్రధారులు తమ పోర్షను కంఠతా రాక, ప్రామ్‌టింగ్ కోసం సైడు వింగుల్లోకి తెల్లబోయి చూడటం నిత్యం జరుగుతున్నదే!

తొలి ప్రహసనంతో అంత స్ఫూర్తి కలగడం వల్లనే వీరేశలింగం తెలుగులో అసంఖ్యాక ప్రహసనాలు రచించగలిగారు; ప్రచురించ గలిగారు. సంఘంలోని సకల కాలుష్యాలనూ కడిగివేయాలన్న స్థిర సంకల్పంతోనే – 'హాస్యరస పోషకంగా, వ్యంగ్య ధోరణిలో' సంఘ దురాచారాలను విమర్శించడానికే ప్రహసనమొక నిశితాయుధమని ఆయన విశ్వసించాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2340**

* * *

**Read other books of Dr. Avantsa Somasundar @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.+Avantsa+Somasundar&id=879**